ChimataMusic.com

# సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..

**చిత్రం: సింహబలుడు (1978)**

**పాడినవారు: S P బాలు, L R ఈశ్వరి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: M S విశ్వనాథన్**

---

**పల్లవి:**

సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..

సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..

అల్లిబిలి సంతలోన పిల్లగాలి జాతరాయె తళుకు బెళుకు కనవేరా??

పాలవెల్లి పుంతకాడ పైటకొంగు జారిపోయె, పడుచు గొడవ వినవేరా??

సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..

సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..

కన్ను కన్ను గీటుతుంటె, సన్న సన్న మంట రేగె, కలికి చిలుక ఇటు రావే..

హాయ్ హాయ్.. ఒళ్ళు ఒళ్ళు మీటుకుంటె, వగలమారి సెగలు పుట్టె, వలపు పిలుపు విని పోవే!!

**చరణం 1:**

బానిసగా వచ్చావు, నన్నే నీ బానిసగా చేసుకున్నావు..

మగతనం చూపావు, నాలో ఆడతనాన్ని నిద్ర లేపావు!!

రేయి తెల్లారి చల్లారి పోతుందిరా.. రా రా నా దొరా..

తీగ అల్లాడి అల్లాడి పోతుందిరా.. రా రా సుందరా!!

ఒకటున్నది నీలో, ఒడుపున్నది నాలో..

అది ఉన్నదీ, లేనిదీ, హా తెలుసుకో!!

మెరుపున్నది నాలో, ఉరుమున్నది నీలో

అది నీదనీ, ఇది నాడనీ, హా మరచిపో!!

సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..

అల్లిబిలి సంతలోన,  పిల్లగాలి జాతరాయె, తళుకు బెళుకు కనవేరా??

ఒళ్ళు ఒళ్ళు మీటుకుంటె, వగలమారి సెగలు పుట్టె, వలపు పిలుపు విని పోవే!!

## చరణం 2:

ఈ ద్వీపానికి దీపానివి నువ్వు, ఈ లంకకే నెలవంకవి నువ్వు..

హ హ హ హ

మల్లెపువ్వంటి రవ్వంటి మనసుందిలే, మగ తోడుందిలే..

చింతచిగురంటి పొగరుంది వగరుందిలే, సెగ రేగిందిలే..

వలపున్నది నాలో, వల ఉన్నది నీలో..

ఆ పట్టుని, ఈ విడుపునే, హా కోరుకో!!

సగమున్నది నాలో, సగమున్నది నీలో..

రెంటినీ జంటగా మలుచుకో.. హోయ్!!

హ..సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..

**అల్లిబిలి సంతలోన, పిల్లగాలి జాతరాయె, తళుకు బెళుకు కనవేరా??**

**ఒళ్ళు ఒళ్ళు మీటుకుంటె, వగలమారి సెగలు పుట్టె, వలపు పిలుపు విని పోవే!!**

**సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్..**

**సన్నజాజులోయ్.. హ.. కన్నె మోజులోయ్!!**